క్లుప్తంగా

లింగాలలో ఉపాధి పనులు



మండవల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంటకాలువ మరమ్మతులు చేపట్టడం ద్వారా రైతులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని ఎంపీపీ ఎస్.నవీన్ అన్నారు. లింగాలలో రూ.64 వేల ఉపాధి నిధులతో పంట బోదె పనులను 47 మంది కూలీలు మంగళవారం చేపట్టారు. నవీన్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పంట కాలువలు, పంట బోదెలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దీంతో పొలాలకు పుష్కలంగా నీరు చేరుతుందని తెలిపారు. ఈ కారణంగా రైతులు పుష్కలంగా పంటలు పండించే వీలు కలుగుతుందన్నారు.

ఆరుద్రకు ఘన నివాళి



గుడివాడ టౌన్: ప్రముఖ కవి, సాహితీవేత్త ఆరుద్ర వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విప్లవ సాహితీ సాహిత్య గీత రచయితగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఆరుద్ర గొప్పదనాన్ని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, సాహితీవేత్తలు మాల్యాద్రి, లంకా సురేంద్ర, రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, అరుణ, నాయకులు వీరమ్మ, ప్రభుదాసు, బీవీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంటకాలువలో షట్లర్లకు మరమ్మతులు



కోడూరు: కోడూరు–అవనిగడ్డ ప్రధాన పంట కాలువకు ఉన్న షట్లర్ల మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మాచవరం నుంచి దింటిమెరక వరకు కాలువ పొడవునా ఉన్న అన్ని షట్లర్లను తొలగించి కొత్త షట్లర్లను ఏర్పాటు చేసేందుకు పనులు చేస్తున్నారు. ప్రధాన పంట కాలువల నుంచి బ్రాంచ్ కాలువలకు నీటిని మళ్లించేందుకు ఉపయోగపడే ఈ షట్లర్లు అనేక ప్రాంతాల్లో తుప్పు పట్టి శిథిలావస్థకు చేరాయని, ఉన్నతాధికారుల ఆదేశాలతో నూతన షట్లర్లు బిగించనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. వెల్డర్లు పాత షట్లర్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇరిగేషన్ సిబ్బంది పర్యవేక్షించారు.

రామేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు ప్రారంభం



టేకుపల్లి(మోపిదేవి): శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ బాల పార్వతీ సమేత రామేశ్వరస్వామివారి వార్షిక కల్యాణోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని టేకుపల్లి గ్రామంలో ఉదయం శ్రీ బాలా పార్వతీ సమేత రామేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్లకు శ్రీ విజయేంద్ర సరస్వతీ కంచికామకోటిపీఠం అధిపతి తరఫున పట్టువస్త్రాలను సమర్పించారు. సాయంత్రం 7 గంటలకు యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, వాస్తు పూజ, ధ్వజారోహణ, బలిహరణ, నీరాజన మంత్రపుష్పాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

కూటమి అభ్యర్థుల విజయం

మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో గుడివాడ, పామర్రు టీడీపీ అభ్యర్థులు వెనిగండ్ల రాము, వర్ల కుమార్‌రాజా గెలుపొందారు. కైకలూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ విజయం సాధించారు.



విజయం సాధించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్‌రాజా



కైలే అనిల్‌కుమార్, పామర్రు వైఎస్సార్ సీపీ అభ్యర్థి



విజయం సాధించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము



వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి నాని

పామర్రు: సార్వత్రిక ఎన్నికల్లో పామర్రు నియోజకవర్గంలో టీడీపీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్‌రాజా విజయం సాధించారు. నియోజకవర్గంలోని 238 పోలింగ్ బూత్‌లను 17 రౌండ్‌లలో లెక్కింపును మచిలీపట్నంలో మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని తోట్లవల్లూరు, పమిడిముక్కల, పామర్రు, పెదపారుపూడి, మొవ్వ మండలాల వారీగా ఓట్ల లెక్కింపును నిర్వహించారు. మొదటి రౌండ్‌లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌కు 4,093 ఓట్లు రాగా టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజాకు 5,724 ఓట్లు వచ్చాయి. 1,631 ఓట్ల మెజార్టీ టీడీపీ అభ్యర్థికి వచ్చింది. రెండో రౌండ్‌లో టీడీపీ అభ్యర్థికి 2,403 ఓట్లు మెజార్టీ వచ్చింది. 16వ రౌండ్ పూర్తయ్యేసరికి కుమార్‌రాజాకు 30,176 ఓట్ల మెజార్టీ వచ్చింది. 17వ రౌండ్ పూర్తయ్యేసరికి వైఎస్సార్ సీపీ అభ్యర్థి కై లే అనిల్‌కుమార్‌కు 63,719 ఓట్లు రాగా టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజాకు 92,853 ఓట్లు వచ్చాయి. 29,134 ఓట్ల మెజార్టీతో కుమార్‌రాజా విజయం సాధించారు.

గుడివాడలో వెనిగండ్ల రాము విజయం

గుడివాడ టౌన్: మే 13వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గుడివాడ ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము విజయం సాధించారు. ఆయన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఓటమి పొందారు. ఎన్నికల అధికారి పి.పద్మావతి ఇచ్చిన వివరాల ప్రకారం మొత్తం 1,68,579 ఓట్లు పోలయ్యాయి. వెనిగండ్ల రాముకు 1,09,980 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి 56,940 ఓట్లు పోలయ్యాయి. జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన వడ్డాది గోవిందరావు (రాజేష్)కు 1,333 ఓట్లు పోలయ్యాయి. ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థులకు 2,352 ఓట్లు రాగా నోటాకు 999 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

కైకలూరు.. కమలం కైవసం



గెలుపొందిన బీజేపీ అభ్యర్థి కామినేని



వైఎస్సార్ సీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు

కైకలూరు: సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాల్లో కైకలూరు నియోజకవర్గం కమలం కైవసమైంది. ఏలూరులోని సర్ సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఓట్ల లెక్కింపు మంగళవారం జరిగింది. వైఎస్సార్ సీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)పై బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ 45,273 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.భాస్కర్ ధ్రువీకరణ పత్రాన్ని కామినేనికి అందించారు. నియోజకవర్గంలో మొత్తం 1,79,536 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 14 టిబుళ్లపై 14 బూత్‌ల చొప్పున 17 రౌండ్లు కౌంటింగ్ జరిగింది.

అభ్యర్థులు ఓట్లు సాధించింది ఇలా..

ఈవీఎంల లెక్కింపు ద్వారా బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ (కమలం)కు 1,08,311 ఓట్లు రాగా, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలిపి మొత్తం 1,09,280 ఓట్లు వచ్చాయి. అదే విధంగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)కు 431 పోస్టల్ ఓట్లు కలుపుకుని 64,007 ఓట్లు సాధించారు. బొడ్డు నోబుల్ (కాంగ్రెస్) పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 38 కలుపుకుని 2,480 ఓట్లు సాధించారు. స్వతంత్ర అభ్యర్థి మాదాసు సత్యనారాయణ (గ్లాసు)కు 7 పోస్టల్ ఓట్లు కలిపి 1,059 వచ్చాయి. జై భీం రామ్ భారత్ పార్టీ నుంచి గొంతుపులుగు సతీష్(కోటు)కు 258, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన లావేటి వీర శివాజీ (సింహం)కు 3 పోస్టల్ ఓట్లు కలుపుకుని 213 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి ఆలుమోలు సోమేశ్వరరావు (డైమండ్) 356 ఓట్లు, భారత చైతన్య యువజన పార్టీకి చెందిన కమతం నిరీక్షణరావు (గస్ కిసాన్)కు 253, స్వతంత్ర అభ్యర్థి బొడ్డు కిరణ్‌కుమార్ (బ్లాక్ బోర్డు)కు పోస్టల్ బ్యాలెట్ ఒక ఓటుతో కలుపుకుని 179, స్వతంత్ర అభ్యర్థి చెన్నంశెట్టి సోమసుందరరావు (బకెట్)కు ఒక పోస్టల్ బ్యాలెట్ ఓటు కలుపుకుని 131, స్వతంత్ర అభ్యర్థి బలి గణేష్ (బ్యాట్)కు 79, స్వతంత్ర అభ్యర్థి కొప్పుల విజయబాబు (హెల్మెట్)కు పోస్టల్ బ్యాలెట్ ఓటు ఒకటి కలిపి 71 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి కోటి శ్రీనివాసరావు (రింగ్)కు 67 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం 1,452 చెల్లాయి. మరో 10 నోటాగా వచ్చాయి. మొత్తం కౌంటింగ్‌లో 1,588 నోటా ఓట్లు లెక్క తేలాయి.

మెజారిటీ ఇలా..

కౌంటింగ్ మొత్తం 14 టిబుళ్లపై 17 రౌండ్లు జరిగింది. మొదటి నుంచి బీజేపీ మెజార్టీలో ఆధిక్యత సాధించింది. కామినేని శ్రీనివాస్, సమీప ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి డీఎన్నార్‌పై 1వ రౌండ్‌లో 2,371, 2వ రౌండ్‌లో 3,848, 3వ రౌండ్‌లో 6,033, 4వ రౌండ్‌లో 7,664, 5వ రౌండ్‌లో 9,484, 6వ రౌండ్‌లో 12,820, 7వ రౌండ్‌లో 15,190, 8వ రౌండ్‌లో 17,934, 9వ రౌండ్‌లో 21,480, 10వ రౌండ్‌లో 24,239, 11వ రౌండ్‌లో 28,420, 12వ రౌండ్‌లో 31,276, 13వ రౌండ్‌లో 34,068, 14వ రౌండ్‌లో 36,988, 15వ రౌండ్‌లో 39,802, 16వ రౌండ్‌లో 43,114, 17వ రౌండ్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలుపుకుని మొత్తం 45,273 మెజార్టీని కామినేని సాధించారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం



దాతలను బాబావారి శేషవస్త్రంతో సత్కరిస్తున్న అర్చకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానానికి మంగళవారం సాయంత్రం దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. మందిర అభివృద్ధి సేవల్లో తాము కూడా భాగస్వామి కావాలనే ఉద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. మందిర గౌరవాధ్యక్షుడు గౌతంరెడ్డి మాట్లాడుతూ మందిరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. భక్తులు, దాతల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులను బాబావారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత

గన్నవరం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144 యాక్ట్ 30ను అమలులోకి తీసుకువచ్చారు. గన్నవరంతో పాటు పలు గ్రామాల కూడళ్ల వద్ద పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. మెడికల్ షాపులు, పాల బూత్‌లు మినహా మిగిలిన దుకాణాలను మూసివేశారు. దీంతో సాయంత్రం వరకు ఎటువంటి ఘటనలు జరగకుండా నివారించారు. అయితే ఫలితాలు వెలువడినప్పటి నుంచి టీడీపీ నేతలు ర్యాలీలు నిర్వహించడంతో పాటు భారీగా బాణసంచా కాల్చారు. ర్యాలీలపై నిషేధం ఉన్నప్పటికి పోలీసులు మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. దీంతో టీడీపీ నేతలు రోడ్లపై హల్‌చల్ చేశారు.

ఇబ్రహీంపట్నం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, పరిసర గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. జూపూడి నిమ్రా, నోవా కళాశాలల్లో మంగళవారం జరిగిన కౌంటింగ్‌కు పోలీస్ యంత్రాంగం అవాంఛనీయ ఘటనలకు చోటులేకుండా పటిష్ట బందోబస్తుతో పాటు ఆంక్షలు విధించింది. రోడ్లపై ప్రజల సంచారం పూర్తిగా నిలిచిపోయింది. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్, పరిసర గ్రామాల్లో దుకాణాలను సైతం మూయించారు. పాల కేంద్రాలు, మెడికల్ షాపులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. 65వ నంబర్ జాతీయ రహదారి వెంట ప్రతి 200 మీటర్లకు పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో పోలీసుల సంచారం ఎక్కువ కావడంతో స్థానికులు రోడ్డుపైకి రాలేదు.

వీరులపాడు: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ మహాలక్ష్మణుడు కోరారు. మండలంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ మహాలక్ష్మణుడు మంగళవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరు: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు మంగళవారం 144 సెక్షన్ విధించారు. తెల్లవారుఝాము నుంచే పోలీసులు గస్తీ తిరుగుతూ శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టారు. దుకాణాలు, హోటళ్లు, ప్రైవేటు వ్యాపార సంస్థలను మూసివేయించారు. ఆర్టీసీ బస్సులు మాత్రం యథావిధిగా తిరిగాయి. పోలీసు ఆంక్షలతో తిరువూరు పట్టణంలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది.

నందిగామ: సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే వీడియోలు, మెసేజ్‌లు పెడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌వో హనీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత కూడా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ఉండాలన్నారు. ఎవరైనా సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియా గ్రూపులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.

అభయాంజనేయస్వామి సన్నిధిలో అన్నదానం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక ప్రసిద్ధ అభయాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజనేయునికి తమలపాకులతో పూజలు వైభవంగా జరిగాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో 200 మంది భక్తులకు ఉయ్యాల దుర్గాప్రసాద్, యామినీలక్ష్మి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ ఈఓ కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలోని శ్రీఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామికి విశేషంగా అప్పాలు, వడలు నైవేద్యంగా సమర్పించారు. సిందూరం, ఆకు పూజలు చేసి ప్రత్యేక హారతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

మహానందీశ్వరస్వామికి అభిషేకం

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో మంగళవారం త్రయోదశి సందర్భంగా ప్రదోష కాలంలో శ్రీమహానందీశ్వర స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈఓ ఎం.గంగాధరరావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉప్పలమ్మను దర్శించుకున్న కొడాలి నాని



అమ్మవారికి పూజలు చేస్తున్న కొడాలి నాని



కొడాలిని సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులోని శ్రీ ఉప్పలమ్మ తల్లి అమ్మవారిని గుడివాడ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ నిర్వాహకులు అయికా వెంకటేశ్వరరావు, సూరిబాబు, ఆంజనేయులు, చుక్కల ఉపేంద్ర ఆలయ మర్యాదలతో సన్మానించి అమ్మవారి ప్రసాదాలను అందించారు. తొలుత ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలను ఒనరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గళ్లా అక్కయ్య నాయుడు, నరహరిశెట్టి కిశోర్‌నాయుడు, మిరియాల రాజేంద్రప్రసాద్, కుంచపర్తి సాయి, జి.రవి, పెనుమాల రంగారావు, కొడాలి సుధాకర్ పాల్గొన్నారు.

ఆలోచనలకు భౌతిక రూపం చిత్రలేఖనం



జమీగొల్వేపల్లిలో తాము వేసిన చిత్రాలను చూపుతున్న చిన్నారులు



ముదినేపల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు నీతికథలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

జమీగొల్వేపల్లి(పామర్రు): విద్యార్థుల ఆలోచనలకు, ఊహలకు భౌతిక రూపమే డ్రాయింగ్ అని గ్రంథాలయాధికారి వి.నాగసురేష్ అన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లిలోని శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగంగా మంగళవారం డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాయింగ్‌కు సహజత్వం ప్రతిబింబించే విధంగా రంగులు అద్దాలన్నారు. విద్యార్థులకు డ్రాయింగ్ ద్వారా చక్కని సృజనాత్మకత ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆకట్టుకునే విధంగా బొమ్మలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు దీవి వంశీకృష్ణ, విశ్రాంత ఉద్యోగి సీహెచ్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

పామర్రులో..

స్థానిక ద్వితీయ శ్రేణి గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థులకు వ్యాయామం చేయించారు. అంతేకాకుండా ఫోమ్ గేమ్స్‌పై అవగాహన కల్పించి వారిచేత ఆడించారు.

విద్యార్థులకు నీతికథల బోధన

ముదినేపల్లి రూరల్: స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు మంగళవారం నీతికథలు బోధించారు. స్థానిక ఉపాధ్యాయుడు కుమార్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు వివిధ పుస్తకాల నుంచి సేకరించిన నీతి కథలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఇలాంటి నీతి కథలు విద్యార్థులలో మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం లైబ్రేరియన్ ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



పామర్రులో గేమ్స్ ఆడుతున్న చిన్నారులు

అలరించిన నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్యకారులు ప్రదర్శించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల అనంతరం నృత్యాలయానికి చెందిన ఏ.విజయలక్ష్మి శిష్యబృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకుని రాజగోపురం వద్దకు చేరుకున్న భక్తులు నృత్యప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం కళాబృంద సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించిన దేవస్థాన అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



శిక్షణ పొందిన విద్యార్థులతో కోచ్ రాజు, ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్

కంకిపాడు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని గోసాల హెచ్ఎంకే హైస్కూల్ ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్ అన్నారు. జిల్లా క్రీడా సాధికార సంస్థ పర్యవేక్షణలో హెచ్ఎంకే స్కూల్‌లో నిర్వహించిన వేసవి క్రీడా శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఫుట్‌బాల్, వాలీబాల్, ఇతర క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్ పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక వికాసం, దృఢత్వం ఏర్పడతాయన్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ రాజును ప్రత్యేకంగా అభినందించారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామికి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ అభిషేకాలు చేయించుకునేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి పుట్టలో పాలు పోసి అభిషేకాలు చేయించుకుని దర్శించుకున్నారు. పాలపొంగళ్లశాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారుచేసి స్వామికి సమర్పించారు. ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో సుబ్బారాయుడి ఈ కార్యక్రమాన్ని డికి 160కి పైగా అభిషేకాలు జరిగాయి. సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షించారు.

కృష్ణా యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు దృశ్యాలు



రౌండ్ల వారీగా ఓట్ల వివరాలను వెల్లడిస్తున్న పెడన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ



పెడన నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల ద్వారా వచ్చిన ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది



అవనిగడ్డ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది



క్లుప్తంగా

లింగాలలో ఉపాధి పనులు



మండవల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంటకాలువ మరమ్మతులు చేపట్టడం ద్వారా రైతులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని ఎంటీపీ ఎస్.నవీన్ అన్నారు. లింగాలలో రూ.64 వేల ఉపాధి నిధులతో పంట బోదె పనులను 47 మంది కూలీలు మంగళవారం చేపట్టారు. నవీన్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పంట కాలువలు, పంట బోదెలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దీంతో పొలాలకు పుష్కలంగా నీరు చేరుతుందని తెలిపారు. ఈ కారణంగా రైతులు పుష్కలంగా పంటలు పండించే వీలు కలుగుతుందన్నారు.

ఆరుద్రకు ఘన నివాళి



గుడివాడ టౌన్: ప్రముఖ కవి, సాహితీవేత్త ఆరుద్ర వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విప్లవ సాహితీ సాహిత్య గీత రచయితగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఆరుద్ర గొప్పదనాన్ని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, సాహితీవేత్తలు మాల్యాద్రి, లంకా సురేంద్ర, రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, అరుణ, నాయకులు వీరమ్మ, ప్రభుదాసు, బీవీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంటకాలువలో షట్లర్లకు మరమ్మతులు



కోడూరు: కోడూరు–అవనిగడ్డ ప్రధాన పంట కాలువకు ఉన్న షట్లర్ల మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మాచవరం నుంచి దింటిమెరక వరకు కాలువ పొడవునా ఉన్న అన్ని షట్లర్లను తొలగించి కొత్త షట్లర్లను ఏర్పాటు చేసేందుకు పనులు చేస్తున్నారు. ప్రధాన పంట కాలువల నుంచి బ్రాంచ్ కాలువలకు నీటిని మళ్లించేందుకు ఉపయోగపడే ఈ షట్లర్లు అనేక ప్రాంతాల్లో తుప్పు పట్టి శిథిలావస్థకు చేరాయని, ఉన్నతాధికారుల ఆదేశాలతో నూతన షట్లర్లు బిగించనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. వెల్డర్లు పాత షట్లర్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇరిగేషన్ సిబ్బంది పర్యవేక్షించారు.

రామేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు ప్రారంభం



టేకుపల్లి(మోపిదేవి): శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ బాల పార్వతీ సమేత రామేశ్వరస్వామివారి వార్షిక కల్యాణోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని టేకుపల్లి గ్రామంలో ఉదయం శ్రీ బాలా పార్వతీ సమేత రామేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్లకు శ్రీ విజయేంద్ర సరస్వతీ కంచికామకోటిపీఠం అధిపతి తరఫున పట్టువస్త్రాలను సమర్పించారు. సాయంత్రం 7 గంటలకు యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, వాస్తు పూజ, ధ్వజారోహణ, బలిహరణ, నీరాజన మంత్రపుష్పాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

కూటమి అభ్యర్థుల విజయం

మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో గుడివాడ, పామర్రు టీడీపీ అభ్యర్థులు వెనిగండ్ల రాము, వర్ల కుమార్‌రాజా గెలుపొందారు. కైకలూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ విజయం సాధించారు.



విజయం సాధించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్‌రాజా



కైలే అనిల్‌కుమార్, పామర్రు వైఎస్సార్ సీపీ అభ్యర్థి



విజయం సాధించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము




వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి నాని

పామర్రు: సార్వత్రిక ఎన్నికల్లో పామర్రు నియోజకవర్గంలో టీడీపీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్‌రాజా విజయం సాధించారు. నియోజకవర్గంలోని 238 పోలింగ్ బూత్‌లను 17 రౌండ్‌లలో లెక్కింపును మచిలీపట్నంలో మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని తోట్లవల్లూరు, పమిడిముక్కల, పామర్రు, పెదపారుపూడి, మొవ్వ మండలాల వారీగా ఓట్ల లెక్కింపును నిర్వహించారు. మొదటి రౌండ్‌లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌కు 4,093 ఓట్లు రాగా టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజాకు 5,724 ఓట్లు వచ్చాయి. 1,631 ఓట్ల మెజార్టీ టీడీపీ అభ్యర్థికి వచ్చింది. రెండో రౌండ్‌లో టీడీపీ అభ్యర్థికి 2,403 ఓట్లు మెజార్టీ వచ్చింది. 16వ రౌండ్ పూర్తయ్యేసరికి కుమార్‌రాజాకు 30,176 ఓట్ల మెజార్టీ వచ్చింది. 17వ రౌండ్ పూర్తయ్యేసరికి వైఎస్సార్ సీపీ అభ్యర్థి కై లే అనిల్‌కుమార్‌కు 63,719 ఓట్లు రాగా టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజాకు 92,853 ఓట్లు వచ్చాయి. 29,134 ఓట్ల మెజార్టీతో కుమార్‌రాజా విజయం సాధించారు.

గుడివాడలో వెనిగండ్ల రాము విజయం

గుడివాడ టౌన్: మే 13వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గుడివాడ ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము విజయం సాధించారు. ఆయన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఓటమి పొందారు. ఎన్నికల అధికారి పి.పద్మావతి ఇచ్చిన వివరాల ప్రకారం మొత్తం 1,68,579 ఓట్లు పోలయ్యాయి. వెనిగండ్ల రాముకు 1,09,980 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి 56,940 ఓట్లు పోలయ్యాయి. జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన వద్దాది గోవిందరావు (రాజేష్)కు 1,333 ఓట్లు పోలయ్యాయి. ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థులకు 2,352 ఓట్లు రాగా నోటాకు 999 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

కైకలూరు.. కమలం కైవసం



గెలుపొందిన బీజేపీ అభ్యర్థి కామినేని



వైఎస్సార్ సీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు

కైకలూరు: సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాల్లో కైకలూరు నియోజకవర్గం కమలం కైవసమైంది. ఏలూరులోని సర్ సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఓట్ల లెక్కింపు మంగళవారం జరిగింది. వైఎస్సార్ సీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)పై బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ 45,273 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.భాస్కర్ ధ్రువీకరణ పత్రాన్ని కామినేనికి అందించారు. నియోజకవర్గంలో మొత్తం 1,79,536 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 14 టెబుళ్లపై 14 బూత్‌ల చొప్పున 17 రౌండ్లు కౌంటింగ్ జరిగింది.

అభ్యర్థులు ఓట్లు సాధించింది ఇలా..

ఈవీఎంల లెక్కింపు ద్వారా బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ (కమలం)కు 1,08,311 ఓట్లు రాగా, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలిపి మొత్తం 1,09,280 ఓట్లు వచ్చాయి. అదే విధంగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)కు 431 పోస్టల్ ఓట్లు కలుపుకుని 64,007 ఓట్లు సాధించారు. బొడ్డు నోబుల్ (కాంగ్రెస్) పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 38 కలుపుకుని 2,480 ఓట్లు సాధించారు. స్వతంత్ర అభ్యర్థి మాదాసు సత్యనారాయణ (గ్లాసు)కు 7 పోస్టల్ ఓట్లు కలిపి 1,059 వచ్చాయి. జై భీం రామ్ భారత్ పార్టీ నుంచి గొంతుపులుగు సతీష్(కోటు)కు 258, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన లావేటి వీర శివాజీ (సింహం)కు 3 పోస్టల్ ఓట్లు కలుపుకుని 213 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి ఆలుమోలు సోమేశ్వరరావు (డైమండ్) 356 ఓట్లు, భారత చైతన్య యువజన పార్టీకి చెందిన కమతం నిరీక్షణరావు (గన్ కిసాన్)కు 253, స్వతంత్ర అభ్యర్థి బొడ్డు కిరణ్‌కుమార్ (బ్లాక్ బోర్డు)కు పోస్టల్ బ్యాలెట్ ఒక ఓటుతో కలుపుకుని 179, స్వతంత్ర అభ్యర్థి చెన్నంశెట్టి సోమసుందరరావు (బకెట్)కు ఒక పోస్టల్ బ్యాలెట్ ఓటు కలుపుకుని 131, స్వతంత్ర అభ్యర్థి బలి గణేష్ (బ్యాట్)కు 79, స్వతంత్ర అభ్యర్థి కొప్పుల విజయబాబు (హెల్మెట్)కు పోస్టల్ బ్యాలెట్ ఓటు ఒకటి కలిపి 71 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి కోటి శ్రీనివాసరావు (రింగ్)కు 67 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం 1,452 చెల్లాయి. మరో 10 నోటాగా వచ్చాయి. మొత్తం కౌంటింగ్‌లో 1,588 నోటా ఓట్లు లెక్క తేలాయి.

మెజారిటీ ఇలా..

కౌంటింగ్ మొత్తం 14 టెబుళ్లపై 17 రౌండ్లు జరిగింది. మొదటి నుంచి బీజేపీ మెజార్టీలో ఆధిక్యత సాధించింది. కామినేని శ్రీనివాస్, సమీప ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి డీఎన్నార్‌పై 1వ రౌండ్‌లో 2,371, 2వ రౌండ్‌లో 3,848, 3వ రౌండ్‌లో 6,033, 4వ రౌండ్‌లో 7,664, 5వ రౌండ్‌లో 9,484, 6వ రౌండ్‌లో 12,820, 7వ రౌండ్‌లో 15,190, 8వ రౌండ్‌లో 17,934, 9వ రౌండ్‌లో 21,480, 10వ రౌండ్‌లో 24,239, 11వ రౌండ్‌లో 28,420, 12వ రౌండ్‌లో 31,276, 13వ రౌండ్‌లో 34,068, 14వ రౌండ్‌లో 36,988, 15వ రౌండ్‌లో 39,802, 16వ రౌండ్‌లో 43,114, 17వ రౌండ్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలుపుకుని మొత్తం 45,273 మెజార్టీని కామినేని సాధించారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం



దాతలను బాబావారి శేషవస్త్రంతో సత్కరిస్తున్న అర్చకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానానికి మంగళవారం సాయంత్రం దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. మందిర అభివృద్ధి సేవల్లో తాము కూడా భాగస్వామి కావాలనే ఉద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. మందిర గౌరవాధ్యక్షుడు గౌతంరెడ్డి మాట్లాడుతూ మందిరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. భక్తులు, దాతల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులను బాబావారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

అభయాంజనేయస్వామి సన్నిధిలో అన్నదానం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక ప్రసిద్ధ అభయాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజనేయునికి తమలపాకులతో పూజలు వైభవంగా జరిగాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో 200 మంది భక్తులకు ఉయ్యాల దుర్గాప్రసాద్, యామినీలక్ష్మి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ ఈఓ కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయి బాబా మందిరంలోని శ్రీఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామికి విశేషంగా అప్పాలు, వడలు నైవేద్యంగా సమర్పించారు. సిందూరం, ఆకు పూజలు చేసి ప్రత్యేక హారతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

మహానందీశ్వరస్వామికి అభిషేకం

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో మంగళవారం త్రయోదశి సందర్భంగా ప్రదోష కాలంలో శ్రీమహానందీశ్వర స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈఓ ఎం.గంగాధరరావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత

గన్నవరం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144 యాక్ట్ 30ను అమలులోకి తీసుకువచ్చారు. గన్నవరంతో పాటు పలు గ్రామాల కూడళ్ల వద్ద పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. మెడికల్ షాపులు, పాల బూత్‌లు మినహా మిగిలిన దుకాణాలను మూసివేశారు. దీంతో సాయంత్రం వరకు ఎటువంటి ఘటనలు జరగకుండా నివారించారు. అయితే ఫలితాలు వెలువడినప్పటి నుంచి టీడీపీ నేతలు ర్యాలీలు నిర్వహించడంతో పాటు భారీగా బాణసంచా కాల్చారు. ర్యాలీలపై నిషేదం ఉన్నప్పటికి పోలీసులు మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. దీంతో టీడీపీ నేతలు రోడ్లపై హల్‌చల్ చేశారు.

ఇబ్రహీంపట్నం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, పరిసర గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. జూపూడి నిమ్రా, నోవా కళాశాలల్లో మంగళవారం జరిగిన కౌంటింగ్‌కు పోలీస్ యంత్రాంగం అవాంఛనీయ ఘటనలకు చోటులేకుండా పటిష్ట బందోబస్తుతో పాటు ఆంక్షలు విధించింది. రోడ్లపై ప్రజల సంచారం పూర్తిగా నిలిచిపోయింది. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్, పరిసర గ్రామాల్లో దుకాణాలను సైతం మూయించారు. పాల కేంద్రాలు, మెడికల్ షాపులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. 65వ నంబర్ జాతీయ రహదారి వెంట ప్రతి 200 మీటర్లకు పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో పోలీసుల సంచారం ఎక్కువ కావడంతో స్థానికులు రోడ్డుపైకి రాలేదు.

వీరులపాడు: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ మహాలక్ష్మణుడు కోరారు. మండలంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ మహాలక్ష్మణుడు మంగళవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరు: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు మంగళవారం 144 సెక్షన్ విధించారు. తెల్లవారుఝాము నుంచే పోలీసులు గస్తీ తిరుగుతూ శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టారు. దుకాణాలు, హోటళ్లు, ప్రైవేటు వ్యాపార సంస్థలను మూసివేయించారు. ఆర్టీసీ బస్సులు మాత్రం యథావిధిగా తిరిగాయి. పోలీసు ఆంక్షలతో తిరువూరు పట్టణంలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది.

నందిగామ: సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే వీడియోలు, మెసేజ్‌లు పెడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ హనీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత కూడా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ఉండాలన్నారు. ఎవరైనా సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియా గ్రూపులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.

ఉప్పలమ్మను దర్శించుకున్న కొడాలి నాని



అమ్మవారికి పూజలు చేస్తున్న కొడాలి నాని



కొడాలిని సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులోని శ్రీ ఉప్పలమ్మ తల్లి అమ్మవారిని గుడివాడ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ నిర్వాహకులు అయికా వెంకటేశ్వరరావు, సూరిబాబు, ఆంజనేయులు, చుక్కల ఉపేంద్ర ఆలయ మర్యాదలతో సన్మానించి అమ్మవారి ప్రసాదాలను అందించారు. తొలుత ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలను ఒనరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గళ్లా అక్కయ్య నాయుడు, నరహరిశెట్టి కిశోర్‌నాయుడు, మిరియాల రాజేంద్రప్రసాద్, కుంచపర్తి సాయి, జి.రవి, పెనుమాల రంగారావు, కొడాలి సుధాకర్ పాల్గొన్నారు.

ఆలోచనలకు భౌతిక రూపం చిత్రలేఖనం



జమీగొల్వేపల్లిలో తాము వేసిన చిత్రాలను చూపుతున్న చిన్నారులు



ముదినేపల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు నీతికథలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు



పామర్రులో గేమ్స్ ఆడుతున్న చిన్నారులు

జమీగొల్వేపల్లి(పామర్రు): విద్యార్థుల ఆలోచనలకు, ఊహలకు భౌతిక రూపమే డ్రాయింగ్ అని గ్రంథాలయాధికారి వి.నాగసురేష్ అన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లిలోని శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగంగా మంగళవారం డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాయింగ్‌కు సహజత్వం ప్రతిబింబించే విధంగా రంగులు అద్దాలన్నారు. విద్యార్థులకు డ్రాయింగ్ ద్వారా చక్కని సృజనాత్మకత ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆకట్టుకునే విధంగా బొమ్మలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు దీవి వంశీకృష్ణ, విశ్రాంత ఉద్యోగి సీహెచ్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

పామర్రులో..

స్థానిక ద్వితీయ శ్రేణి గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థులకు వ్యాయామం చేయించారు. అంతేకాకుండా ఫోమ్ గేమ్స్‌పై అవగాహన కల్పించి వారిచేత ఆడించారు.

విద్యార్థులకు నీతికథల బోధన

ముదినేపల్లి రూరల్: స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు మంగళవారం నీతికథలు బోధించారు. స్థానిక ఉపాధ్యాయుడు కుమార్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు వివిధ పుస్తకాల నుంచి సేకరించిన నీతి కథలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఇలాంటి నీతి కథలు విద్యార్థులలో మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం లైబ్రేరియన్ ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

అలరించిన నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్యకారులు ప్రదర్శించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల అనంతరం నృత్యాలయానికి చెందిన ఏ.విజయలక్ష్మి శిష్యబృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకుని రాజగోపురం వద్దకు చేరుకున్న భక్తులు నృత్యప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం కళాబృంద సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించిన దేవస్థాన అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



శిక్షణ పొందిన విద్యార్థులతో కోచ్ రాజు, ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్

కంకిపాడు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని గోసాల హెచ్ఎంకే హైస్కూల్ ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్ అన్నారు. జిల్లా క్రీడా సాధికార సంస్థ పర్యవేక్షణలో హెచ్ఎంకే స్కూల్‌లో నిర్వహించిన వేసవి క్రీడా శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఫుట్‌బాల్, వాలీబాల్, ఇతర క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్ పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక వికాసం, దృఢత్వం ఏర్పడతాయన్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ రాజును ప్రత్యేకంగా అభినందించారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామికి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ అభిషేకాలు చేయించుకునేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి పుట్టలో పాలు పోసి అభిషేకాలు చేయించుకుని దర్శించుకున్నారు. పాలపొంగళ్లశాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారుచేసి స్వామికి సమర్పించారు. ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో సుబ్బారాయుడి ఈ కార్యక్రమాన్ని డికి 160కి పైగా అభిషేకాలు జరిగాయి. సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షించారు.

కృష్ణా యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు దృశ్యాలు



రౌండ్ల వారీగా ఓట్ల వివరాలను వెల్లడిస్తున్న పెడన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ



పెడన నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల ద్వారా వచ్చిన ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది



అవనిగడ్డ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

